

ఈ నెల 28న దుర్గంచెరువు వద్ద 'ఇనార్బిట్ దుర్గం చెరువు రన్ 2024' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అందుకు సంబంధించిన అధికారిక జెర్సీ, రేస్ రూట్, మెడల్, చారిటీ బిబ్‌లను శుక్రవారం మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో విడుదల చేశారు. మూడు విభాగాల్లో రన్ నిర్వహించి రూ. 6 లక్షల వరకూ నగదు బహుమతి అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో డీసీపీ ట్రాఫిక్ టి.శ్రీనివాసరావు, విమెన్ సేఫ్టీ డీసీపీ సృజన, రహేజా కార్ప్ సీఓఓ శ్రవణ్ గోనె, ఇనార్బిట్ మాల్ హైదరాబాద్ సెంటర్ హెడ్ శరత్ బెలవాడి తదితరులు పాల్గొన్నారు.

- హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి)

గర్భిణికి అరుదైన వ్యాధి

● నిలోఫర్‌లో చికిత్స.. తల్లీబిడ్డా క్షేమం


తల్లీబిడ్డను కాపాడిన వైద్యులను అభినందిస్తున్న ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి

మంగళ్‌హాట్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అత్యంత అరుదైన వ్యాధితో బాధపడుతున్న ఓ గర్భిణికి నిలోఫర్ ఆస్పత్రి వైద్యులు సాధారణ ప్రసవం చేసి పండంటి బిడ్డకు ప్రాణం పోశారు. సంగారెడ్డి జిల్లా మగ్గంపల్లి గ్రామానికి చెందిన సేవంత బాయ్(31) వీడబ్ల్యూడీ-3 రకం (అధిక రక్తస్రావం)తో బాధపడుతున్నట్టు గతంలోనే నిమ్స్ వైద్యులు గుర్తించారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న సమయంలో సేవంత బాయ్ నిలోఫర్ వైద్యులను సంప్రదించి తనకున్న సమస్యను వివరించింది. గైనకాలజీ వైద్యులు సదరు మహిళకు అప్పటి నుంచి పరీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలందిస్తున్నారు. ఈ నెల 13న ప్రసవం నిమిత్తం వచ్చిన సదరు మహిళకు మరోమారు పరీక్షలు నిర్వహించి సాధారణ ప్రసవం చేశారు. ఆమె ఆడ శిశువుకు జన్మనిచ్చింది. కాన్పు సమయంలో రక్తస్రావం కారణంగా ఆమెకు 27బాటిళ్ల వీడబ్ల్యూ ఫ్యాటర్లను అందించారు. ప్రస్తుతం తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. అరుదైన వ్యాధితో బాధపడుతున్న మహిళకు సాధారణ ప్రసవం చేసిన డాక్టర్ ఇంద్రమణి, డాక్టర్ సునీత, డాక్టర్ అనిత, డాక్టర్ సాధన, డాక్టర్ దామోదర్, డాక్టర్ భవతి, వైద్య సిబ్బందిని ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి అభినందించారు.

కారు ర్యాష్ డ్రైవింగ్ కేసులో మలుపు



పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు

బంజారాహిల్స్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఖరీదైన కారుతో ర్యాష్ డ్రైవింగ్ చేసిన కేసులో పోలీసులు కీలక ఆధారం సేకరించారు. కారు నడిపింది రిచ్ మౌంట్స్ వెంచర్స్ సంస్థ అధినేత కార్తికేయగా గుర్తించారు. లంబోర్గిని కారు హిల్స్ రోడ్లపై ప్రమాదకరంగా నడుపుతున్న వీడియోలు తీసి నెటిజన్లు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ వీడియో ఆధారంగా సుమోటో కింద కేసు నమోదు చేయాలని పశ్చిమ మండలం డీసీపీ జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కారును రెండు రోజుల క్రితం స్వాధీనం చేసుకున్నారు. ఓ వ్యక్తి తానే డ్రైవ్ చేసినట్టు పోలీసులకు చెప్పాడు. కాని సీసీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు కారు నడిపింది కార్తికేయ అని నిర్ధారణకు వచ్చారు. ప్రస్తుతం కార్తికేయ దుబాయ్‌లో ఉన్నట్టు సమాచారం. పోలీసులు అన్ని కోణాల్లో ఈ కేసును విచారిస్తున్నారు.

వేగంగా కారు డ్రైవింగ్.. విద్యార్థులపై కేసు

బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అతి వేగంగా కారు నడిపి ఫుట్‌పాత్ ఎక్కించిన విద్యార్థులపై పోలీసులు కేసు నమోదు చేశారు. బంజారాహిల్స్ జీవీకే మాల్ వద్ద శుక్రవారం ఉదయం పెద్ద శబ్దం వచ్చింది. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు అక్కడకు చేరుకున్నారు. పంజాగుట్ట నుంచి బంజారాహిల్స్ వైపు వెళ్తున్న కారు ఫుట్‌పాత్ ఎక్కి ప్రహరీని ఢీ కొట్టింది. పోలీసులు అందులో ఉన్న వారిని క్షేమంగా బయటకు తీశారు. అందులో ఉన్న వారంతా విద్యార్థులేనని పోలీసులు తెలిపారు. కారును నిర్లక్ష్యంతో వేగంగా నడపడం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. విద్యార్థులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్ట్‌టైం ఉద్యోగం పేరిట మోసం

బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): పార్ట్‌టైం ఉద్యోగం పేరుతో ఓ విద్యార్థి నుంచి సైబర్ నేరగాళ్లు రూ. 26 వేలు కాజేశారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్-12కు చెందిన వై.దినేష్ అనే విద్యార్థి వాట్సాప్‌లో పార్ట్‌టైం ఉద్యోగం అంటూ వచ్చిన ప్రకటనకు ఆకర్షితుడయ్యాడు. రూ. 500 డిపాజిట్ చేయగా రూ. వెయ్యి వచ్చింది. తర్వాత రూ. 26 వేలు డిపాజిట్ చేయించుకున్న సైబర్ నేరగాళ్లు వెబ్‌సైట్‌ను బ్లాక్ చేశారు. దినేష్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భార్యతో గొడవ.. ఇంటి నుంచి వెళ్లిపోయిన భర్త

బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవపడి భర్త ఇంటి నుంచి వెళ్లిపోయాడు. టోలిచౌకికి చెందిన ఇర్ఫాన్ ఉద్దీన్ అహ్మద్ ఏషియన్ పేయింట్ కాంట్రాక్టర్. ఈయనకు గతేడాది సైదాబాద్‌కు చెందిన సుభానా హిబ్బాతో వివాహమైంది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. సుభానాకు ఇది రెండో వివాహం. అయితే వివాహమైన తర్వాత కూడా సుభానా మొదటి భర్త వద్దకు వెళ్లేది. ఈ విషయంలో సుభానా, ఇర్ఫాన్ గొడవ పడేవారు. ఓ సారి సుభానా భర్త తలపై ఇనుప బాక్స్‌తో దాడి చేయడంతో సైదాబాద్‌లో కేసు నమోదైంది. దీంతో ఇర్ఫాన్ మానసికంగా కుంగిపోయి ఓ సారి ఆత్మహత్యాయత్నం చేసి రిహాబిలిటేషన్ సెంటర్‌లో చికిత్స పొందారు. ఈ నెల 18న సుభానా ఎగ్జిబిషన్‌కు వెళ్లగా ఇర్ఫాన్ ఇంట్లోనే ఉన్నాడు. తిరిగి వచ్చే సరికి కనిపించలేదు. అతడి ఆచూకీ కోసం అన్ని చోట్ల వెతికినా ఫలితం లేకపోవడంతో ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

స్వల్ప అగ్ని ప్రమాదం

పంజాగుట్ట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బేగంపేట లైఫ్ స్టైల్ భవనంలోని అరోర బాంక్వెట్ హాల్‌లో స్వల్ప అగ్ని ప్రమాదం జరిగింది. శుక్రవారం ఉదయం గ్యాస్ లీక్ కావడంతో మంటలు రాగా స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పారు. ప్రమాదం తప్పడంతో అక్కడికి వచ్చిన వినియోగదారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

21 నుంచి కోటి ప్రత్యాంగిర మహాయాగం


ఎన్‌టీఆర్ స్టేడియంలో యాగం ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు

కవాడిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జగద్గురు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా శ్రీ సిద్దేశ్వర పీఠం కుర్తాళం ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈనెల 21 నుంచి 28 వరకు దేశంలోనే తొలిసారిగా 108 హోమకుండాలతో 25 వేల కిలోల ఎండు మిరపకాయలతో కోటి ప్రత్యాంగిర మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, పీఠం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచెర్ల శశిభూషణ్, ధర్మాధికారి వల్లూరు శివకోటేశ్వర రాజు. కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, పీఠం పురోహితులు మాచవోలు రమేష్‌శర్మ తెలిపారు. శుక్రవారం యాగం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు యాగం, సాయంత్రం 6.30 గంటలకు భక్తి సంగీతం, శ్రీ లలిత, శ్రీ విష్ణు, సౌందర్య లహరి, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం ఉంటాయని తెలిపారు. రాత్రి 7.30 గంటలకు వివిధ దేవతామూర్తుల కల్యాణ మహోత్సవం, శ్రీ సిద్దేశ్వరానంద భారతి అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. కార్యక్రమాలకు హాజరైన మొదటి పది వేల మంది భక్తులకు వివిధ దేవతల రూపు. కాసు, రుద్రాక్షలను ప్రసాదంగా అందజేస్తామని వారు వెల్లడించారు. కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులను ఆహ్వానిస్తామని వారు తెలిపారు. కోటి ప్రత్యాంగిర మహాయాగంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

రోడ్డు వేయండి..

● పైపులైన్ వేసి వదిలేశారు..
● ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు
● ఇబ్బందుల్లో బీజేఆర్‌నగర్ వాసులు


బీజేఆర్‌నగర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్డు

అమీర్‌పేట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రజా ప్రతినిధుల పట్టింపులేమి, అధికారుల ఉదాసీనత వెరసి డివిజన్‌లో కొన్ని చోట్ల అంతర్గత రోడ్లు అధ్వాన్నంగా మారుతున్నాయి. బల్కంపేట బీజేఆర్‌నగర్‌లోని రోడ్డే ఇందుకు నిదర్శనం. నాలుగు నెలల క్రితం డ్రైనేజీ పైప్ లైన్ వేసేందుకు రోడ్డును తవ్వారు. వెంటనే డీ పీల్లింగ్ లేదా నూతన రోడ్డు వేయాల్సి ఉండగా, ఈ దిశగా అధికారులు దృష్టి సారించడం లేదు. దీంతో స్థానికులు నడవడానికి కూడా అవస్థలు పడుతున్నారు.

మరోపక్క చిన్నపాటి వర్షం పడితే చాలు.. బురద మయంగా మారు తోంది. ఈ రోడ్డుపై రాత్రివేళ నడవాలంటే వృద్ధులు అవస్థలు పడుతున్నారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రత్యేక దృష్టి సారించి నూతన రోడ్డు నిర్మించేలా అధికారులను ఆదేశించాలని స్థానికులు కోరుతున్నారు.

పట్టించుకోని కార్పొరేటర్



రోడ్డు తవ్వి నెలలు గడుస్తున్నా వేయడం లేదు. నూతన రోడ్డు వేయాలని కార్పొరేటర్ కేతినేని సరళను పలు మార్లు కోరినా పట్టించుకోవడం లేదు. అధికారుల వద్దకు మొరపెట్టుకున్నా కూడా ఫలితం లేకుండా పోతోంది. ఇకనైనా ఎమ్మెల్యే దృష్టి సారించాలి.

- ఆనంద్, స్థానికుడు

నడవడానికి ఇబ్బందిగా ఉంది



బల్కంపేట ఆర్య సమాజ్ కార్యాలయంపైన ఉన్న మొదటి వీధిలో డ్రైనేజీ పైపులైన్ నిర్మాణానికి రోడ్డును తవ్వి మరమ్మతులు చేయకుండా వదిలేశారు. దీనిపై నడవాలన్నా, వాహనాలపై వెళ్లాలన్నా ఇబ్బంది పడాల్సి వస్తోంది. కార్పొరేటర్ వద్ద మొర పెట్టుకున్నా పట్టించుకోవడం లేదు. స్థానికులు అవసరాల దృష్ట్యా నూతన రోడ్డును నిర్మించాలి.

- కుంబాల కిషన్ రాజ్, స్థానికుడు

హామీల అమలుకు కృషి:తలసాని


మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

సనత్‌నగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సనత్ నగర్‌లోని మోడల్ కాలనీలో పూజిత అపార్ట్‌మెంట్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి స్థానికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అపార్ట్‌మెంట్ ఎదుట ఉన్న స్థలంలో పార్కును అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, ఫుట్‌పాత్‌ను వినియోగంలోకి తీసుకురావాలని తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కోరారు. వెంటనే చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ యాదవ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అపార్ట్‌మెంట్ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తన దృష్టికి పలు సమస్యలు వచ్చాయని, వాటిని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సనత్‌నగర్‌లో రోడ్డు విస్తరణ పనులు చేపట్టి వాహనదారుల ఇబ్బందులను తొలగిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్ రెడ్డి, పూజిత అపార్ట్‌మెంట్ అధ్యక్షులు వీరారెడ్డి, శశిధర్‌రెడ్డి, ఏఈ జగన్, ఈఈ ఇందిర, సాయి, బుచ్చిబాబు, మోహన్, వాటర్‌వర్క్స్ ఏఈ హరి శంకర్, హార్టికల్చర్ ఈఈ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అబ్దుల్ ఫహీం, శానిటేషన్ అధికారి రవి, వెటర్నరీ అధికారి ప్రతాప్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలను బాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

'బాలికల సాధికారత కోసం నడుద్దాం'


పోస్టర్ ఆవిష్కరిస్తున్న క్రై ప్రతినిధులు

పంజాగుట్ట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఈనెల 24న జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకొని చైల్డ్ రైట్స్ అండ్ యూ(క్రై)ఆధ్వర్యంలో ఈనెల 21న నెక్లెస్ రోడ్‌లో 'బాలికల సాధికారత కోసం నడుద్దాం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని క్రై ప్రతినిధి చెన్నయ్య తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సంస్థ వలంటీర్లు సత్య, సౌమ్య, సోనీతో కలిసి బాలికల సాధికారత కోసం నడుద్దాం పోస్టరును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న ఉదయం 7 గంటలకు నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ నుంచి జలవిహార్ వరకు, అక్కడి నుంచి తిరిగీ వాక్ ప్రారంభమైన ప్రదేశం వరకు వాక్ ఉంటుందన్నారు. బాలికలకు మద్దతు ప్రకటించడం, వారి భద్రత, సంరక్షణ, విద్య పరిస్థితులు మెరుగుపర్చాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంపొందించడానికే ఈ వాక్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నగరంతో పాటు విశాఖపట్నం, చెన్నై, బెంగళూరు నగరాల్లో ఒకే సమయంలో వాక్ నిర్వహిస్తున్నామన్నారు.

ఆలయాన్ని శుభ్రం చేసిన బీజేపీ నేతలు


ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ పిలుపు మేరకు బీజేపీ నాయకులు ఎల్లారెడ్డిగూడలోని హనుమాన్ ఆలయాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ వీరపనేని పద్మ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా అయోధ్య రామాలయం కలగానే మిగిలిందని, ప్రధాని మోదీ అకుంటిత దీక్షతో ఆలయాన్ని పూర్తి చేయడంతో పాటు ఈనెల 22న ప్రతిష్ఠాపన చేపడుతున్నారని, ఇది దేశ ప్రజలు గర్వించదగ్గ విషయమని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బంగారు ప్రశాంత్, సమైక్యాంధ్ర సమితి రాష్ట్ర అధ్యక్షుడు కుమార్‌చౌదరి యాదవ్, నాయకులు అంతారం శాంతికుమార్, ఉమేష్, విష్ణువర్ధన్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదుకు స్పెషల్ డ్రైవ్

ఖైరతాబాద్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఈ నెల 24వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు కోసం పేర్లు నమోదు చేసుకునేందుకు శని, ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఖైరతాబాద్ ఈఆర్‌వో ప్రశాంతి తెలిపారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ అనంతరం ఖైరతాబాద్ నియోజకవర్గంలో 2,97,666 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 1,54,772 మంది, మహిళా ఓటర్లు 1,42,858 మంది, ఇతరులు 35 మంది ఉన్నారు. ఫిబ్రవరి 8న తుది నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో యువత, చిరునామా మారిన వారు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు వచ్చే దరఖాస్తులను ఫిబ్రవరి 8వ తేదీన విడుదల అయ్యే తుది నోటిఫికేషన్‌లో జోడిస్తామని తెలిపారు. చాలా మంది చనిపోయిన వారిని కుటుంబసభ్యులు ఓటరు జాబితాల్లో నుంచి తొలగించేందుకు దరఖాస్తు చేయడం లేదని, ఈసారి వారివారి కుటుంబ సభ్యులు చనిపోయినవారి మరణ ధ్రువీకరణ పత్రాలు జతచేసి ఫారం నెంబరు-7తో దరఖాస్తు చేసుకోవాలని ప్రశాంతి సూచించారు. చిరునామా మారిన వారు సైతం వెంటనే కొత్త చిరునామాపై ఓటు కోసం దరఖాస్తు చేసుకొని పాత చిరునామాలోని ఓటును తొలగించాలని సూచించారు. మరణించిన, చిరునామా మారిన వారిని తొలగించి కొత్త ఓటర్లను జోడిస్తేనే వాస్తవ ఓటర్లు తెలుస్తారని ఆమె పేర్కొన్నారు. శని ఆదివారం ఖైరతాబాద్ నియోజకవర్గంలోని 245 పోలింగ్ కేంద్రాలకు గాను 109 భవనాల్లో బూత్ స్థాయి అధికారులు అందుబాటులో ఉంటారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బోరబండ చిత్రకారుడి చిత్రానికి గుర్తింపు



గౌతమ్ ఆధానీకి జ్ఞాపికను అందజేస్తున్న రేవంత్ రెడ్డి

బోరబండ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): దావోస్‌లో జరుగుతున్న ఆర్థిక సంఘం సమావేశాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ ఆదానీకి తెలంగాణకు చెందిన చిత్రపటాన్ని బహూకరించారు. ఈ చిత్రపటంతో పాటు మరికొన్ని తెలంగాణ ప్రాంతానికి చెందిన చిత్రపటాలను ముఖ్యమంత్రి వెళ్లేటప్పుడే కొనుగోలు చేసి దావోస్‌లో జరుగుతున్న సమావేశాలకు తీసుకెళ్లగా, అందులో బోరబండ ప్రాంతానికి చెందిన ప్రముఖ చిత్ర కారుడు వ్యాసాల ప్రకాశ్ గీచిన చిత్రాన్ని ఆధానీకి అందజేశారు. తాను గీచిన చిత్రాలు ఖండాంతరాలను దాటి ప్రముఖ పారిశ్రామిక వేత్తల వద్దకు చేరడం ఆనందంగా ఉందని చిత్రకారుడు ప్రకాశ్ పేర్కొన్నారు.

స్వర నీరాజనం ఉత్సవాలు


నృత్య ప్రదర్శన చేస్తున్న కళాకారులు

బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): విశాఖ శారదపీఠ పాలిత దైవసన్నిధానంలో స్వర నీరాజనం ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం రామవజ్జుల శ్రీదేవి బృందం ఆలపించిన రామదాసు, త్యాగయ్య, అన్నమాచార్య కీర్తనలు అలరించాయి. నృత్య కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఆలయ పాలక మండలి కోశాధికారి, మాజీ కార్పొరేటర్ కాజా సూర్యనారాయణ, సభ్యులు చుక్కపల్లి సురేష్, ప్రధాన అర్చకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.



● బీజేపీ సెంట్రల్ జోన్ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన గౌతంరావును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న ఖైరతాబాద్ నియోజకవర్గ బీజేపీ నాయకులు అరుణ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి తదితరులు - బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి)



● గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఎమ్మెల్సీ అభ్యర్థి మహేష్‌కుమార్ గౌడ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేస్తున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోహన్‌యాదవ్ తదితరులు

- బంజారాహిల్స్, జనవరి 19(ఆంధ్రజ్యోతి)

ఇంటి నిర్మాణ వ్యర్థాలకు టోల్ ఫ్రీ నెంబర్లు

● నిర్ణీత ధరలకు ఇంటి వద్దకే వచ్చి సేకరణ



అధికారులతో సమావేశమైన జోనల్ కమిషనర్ వెంకటేష్ ధోత్రే

ఖైరతాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ జారవేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. శుక్రవారం ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలలయంలో సూపరింటెండెంట్ ఇంజనీర్, జోనల్ సీపీ, ఉప కమిషనర్లు, ఈఈలు, టౌన్‌ప్లానింగ్ ఏసీపీలు, వైద్యాధికారులు, ఇతర అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జీహెచ్ఎంసీలో టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి చిరునామా చెబితే వారి ఇంటి వద్దకే సిబ్బంది వచ్చి నిర్ణీత ధరల్లోనే ఇంటి నిర్మాణ వ్యర్థాలను సేకరించి వెళ్లారనే విషయమై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. ఎస్ఎస్ఆర్ ఈసీ అనే సంస్థ సిబ్బంది ఈ వ్యర్థాలను సేకరిస్తారని సూచించారు. 2 టన్నుల లోడ్‌కు రూ. 850లు, 4 టన్నుల లోడ్‌కు రూ. 1701, 25 టన్నుల లోడ్‌కు రూ.10,631లు వసూలు చేయాలనే నిబంధనలు ఉన్నాయని, అంత మాత్రమే చెల్లించి నిర్మాణ వ్యర్థాలను వదిలించుకునే వసతి జీహెచ్ఎంసీ కల్పిస్తోందని అధికారులకు వివరించారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి ఇచ్చే సమయాల్లో ఈ విషయమై అవగాహన కల్పించాలని, మైత్రీ సభ్యులతో స్థానికులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. జీహెచ్ఎంసీ టోల్ ఫ్రీ నెంబర్లు 1800 203 0033, 733 000 0203కు ఫోన్ చేసేలా అధికారులు అవగాహన కల్పించాలని జెడ్‌సీ తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. 11 కేవీ అమర్ సొసైటీ, యూకో బ్యాంక్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంట వరకు, 11 కేవీ జింజర్ కోర్ట్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్- 5 ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 11 కేవీ వేదం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు, 11 కేవీ అశ్వినీ హైట్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 11 కేవీ పత్రికా నగర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

● గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్ సింగ్ తెలిపారు. 11 కేవీ టెలిఫోన్ ఎక్స్ఛేంజి, బేగంపేట నాలా ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11 కేవీ సీతారామయ్య టవర్స్, ఇందిరాగాంధీ పురం బేగంపేట, శంకర్ లాల్ నగర్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ పేర్కొన్నారు.

● సైఫాబాద్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ తెలిపారు. 11 కేవీ మహవీర్ ఓహెచ్ ఫీడర్ పరిధిలో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11 కేవీ క్షత్రియా హోటల్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అనీమియా ముక్త్ భారత్ కార్యాచరణపై సంక్షేమ, విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరీక్షల అనంతరం హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి చికిత్స అందించాలన్నారు. ఎనీమియా ముక్త్ భారత్ మంచి కార్యక్రమమని, దీనిని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. అధికారులు బృందాలుగా ఏర్పడి విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటి, డీఐఓ శ్రీకళ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆశన్న, ఇంటర్మీడియట్ విద్యాధికారి ఒడ్డెన్న, ఎస్పీహెచ్‌వో, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో సమస్యలు సీఎం దృష్టికి..

● పోస్ట్‌కార్డ్ క్యాంపెయిన్ ప్రారంభం


సీఎంకు విద్యార్థులు రాసిన పోస్ట్ కార్డులను చూపిస్తున్న సురేష్ గుప్తా, వెంకట్ రెడ్డి, తదితరులు

పంజాగుట్ట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల విద్యాలయాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తున్నామని డయల్ యువర్ విలేజ్ ఇంక్ ఎన్ఆర్ఐ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సురేష్ గుప్తా తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి ఆర్.వెంకటరెడ్డి, తల్లుల సంఘం ప్రతినిధి సాయి లక్ష్మి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు శ్రీకాంత, నాగ మోహన్, లక్ష్మీనారాయణ, సువర్ణ, భాగ్యతో కలిసి విద్యార్థులు సీఎంకు రాసిన ఉత్తరాలను వారు విడుదల చేసి పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ ప్రారంభించి, దాని గురించి వివరించారు. ఇది ప్రభుత్వ పాఠశాలలను రక్షించే ఉద్యమమని, విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకే పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టామని సురేష్ గుప్తా తెలిపారు.

విద్యను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు

రాష్ట్రంలో సుమారు 30 వేల ప్రభుత్వ పాఠశాలలు, 982 గురుకుల విద్యాలయా లు, 475 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయని, వాటిలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేరని, సరిపడా తరగతి గదులు, మరుగుదొడ్లు లేవని సురేష్ గుప్తా పేర్కొన్నారు. మరుగుదొడ్లు సరిగ్గా లేకపోవడంతో బాలికలు నీరు తాగడం లేదని, దీంతో వారి ఆరోగ్యంపై ప్రభావం చూపడమే కాకుండా బడికి వెళ్లడం మనేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాలు విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ నివేదిక ప్ర కారం విద్యా సౌకర్యాల కల్పనలో తెలంగాణ 32వ స్థానంలో నిలిచిందని, ఇది క్షేత్ర స్థాయిలో ఉన్న పరిస్థితులకు అద్దం పడుతుందన్నారు. విద్యపై గత ప్రభుత్వాల నిర్లక్ష వైఖరి కారణంగానే ఇది జరిగినప్పటికీ, దీన్ని మర్చాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందన్నారు. పాఠశాలల్లో వసతుల లేమి గురించి విద్యార్థులకు అనుభవ పూర్వకంగా తెలుస్తుంద ని, అందువల్లే వారితో లేఖలు రాయిస్తున్నామని ఆయన తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సామాజిక కార్యకర్తల ద్వారా వచ్చిన విద్యా సంబంధ సమస్యల పరిష్కారానికి విద్యా శాఖలో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఆయా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. పోస్ట్ కార్డ్ క్యాంపెయిన్ లో 33 జిల్లాల నుంచి 20 వేల మంది విద్యార్థులే పాల్గొంటారనుకుంటే, ఇంకా ఎక్కువ మంది పాల్గొనే అవకాశం ఉందన్నారు. పలు స్వచ్ఛంద సంస్థలు ఈ క్యాంపెయిన్‌లో తాము భాగస్వాములమవుతామని ముందుకు వస్తున్నాయన్నారు.తమ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై విద్యార్థులకు అవగాహన ఉంటుందని, వారు పోస్టు కార్డుపై సమస్యలను రాసి సీఎంకు పోస్ట్ చేస్తారన్నారు. సమావేశంలో కొంతమంది విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు, రేపు రాష్ట్ర వ్యాప్తంగా టైపు రైటింగ్ పరీక్షలు

తార్నాక, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ, ఎస్.బి.టెట్ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21న రాష్ట్ర వ్యాప్తంగా టైపు రైటింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ కంప్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాలిగ తెలిపారు. శుక్రవారం తార్నాకలోని టైపు రైటింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 పరీక్షా కేంద్రాల్లో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ భాషల్లో జూనియర్ గ్రేడ్, లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ విభాగాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, షార్ట్‌హ్యాండ్ పరీక్షలు ఈనెల 28న ఇంగ్లీష్, తెలుగు భాషల్లో నిర్వహిస్తామని తెలిపారు. టైపు రైటింగ్, షార్ట్‌హ్యాండ్‌లో శిక్షణ పూర్తి చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్లు పొందే వారికి కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, హైకోర్టు, కిందిస్థాయి కోర్టుల్లో, ప్రైవేట్ ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని, ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశం, ఫణికుమార్, రాజేశ్వర్, బాలరాజు, రామేశ్వరా చారి, ఓం ప్రకాష్, నాగశ్రీ, పద్మ, చంద్రయ్య, రామారావు, శివ, సత్యనారాయణ పాల్గొన్నారు.

స్కందగిరి ఆలయంలో సీఎస్ ప్రత్యేక పూజలు



విజయేంద్ర సరస్వతి స్వామిజీ ఆశీస్సులు తీసుకుంటున్న సీఎస్ శాంతికుమారి

పద్మారావునగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి) : పద్మారావు నగర్‌లోని స్కం దగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయాన్ని శుక్రవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సందర్శించారు. ఆల య మేనేజింగ్ ట్రస్టీ కృష్ణన్ రాజమణి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి స్వాగతం పలికారు. శాంతికుమారి స్కందగిరి క్షేత్రంలోని సుబ్రహ్మణ్యస్వామి ప్రధాన ఆలయంతో పాటు ఉప ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టత, ప్రాముఖ్యత గురించి ఆల య అర్చకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కంచి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామిజీ ఆశీస్సులు తీసుకున్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సునీత

రోడ్డు పనుల పరిశీలన

చిలకలగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత శుక్రవారం హనుమాన్ ఆలయం, సాయి నికేతన్ స్కూల్ వద్ద రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయడానికి అన్ని చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.



శ్యాంసుందర్‌గౌడ్‌ను సత్కరిస్తున్న సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు

శ్యాంసుందర్‌గౌడ్‌కు సత్కారం

బౌద్ధనగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన శ్యాంసుందర్‌గౌడ్‌ను శుక్రవారం సికింద్రాబాద్ నియోజకవర్గ నాయకులు సత్కరించారు. మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వర్‌రెడ్డి, ముఖ్య నాయకులు రాజశేఖర్‌రెడ్డి, కనకట్ల హరి, వినయ్, రాముపర్మ, శంకర్రావు శ్యాంసుందర్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛాలందజేసి శాలువా కప్పి సత్కరించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, శ్యాంసుందర్‌గౌడ్‌ను రెండోసారి అధ్యక్షుడిగా నియమించడం సంతోషకరమని నాయకులు తెలిపారు.



సీపీఐ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

పోరాటాలతోనే ప్రజాసమస్యలు పరిష్కారం

బౌద్ధనగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పోరాటాలతోనే ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ సికింద్రాబాద్ జోన్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సీతాఫల్‌మండిలో అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఐ రూపొందించిన నూతన క్యాలెండర్‌ను నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సికింద్రాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలపై సీపీఐ అనేక పోరాటాలు కొనసాగించిందని, భవిష్యత్తులో ప్రజలకు అండగా ఉంటూ మరిన్ని ఉద్యమాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు ఉమర్‌ఖాన్, కొమరెల్లి బాబు, సోమయ్య, పాకాల యాదగిరి, లతీఫ్, గౌరీ నాగరాజు, రాములు పాల్గొన్నారు.



శ్రీధర్ మృతదేహం వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

శ్రీధర్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే

బౌద్ధనగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ నాయకుడు శ్రీధర్ మృతి పట్ల ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావుగౌడ్ సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం సీతాఫల్‌మండి మేడిబావి నివాసంలో శ్రీధర్ మృతదేహం వద్ద పుష్పగుచ్ఛాలుంచి ఎమ్మెల్యే నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నాయకులు సుంకు రామచందర్, బొల్ల సుమిత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బాలికల అక్రమ రవాణాపై అవగాహన కల్పిస్తున్న జీఆర్‌పీ పోలీసులు

బాలికలను అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రైళ్లలో బాలబాలికల్ని అక్రమ రవాణ చేస్తే కఠినమైన చర్యలు చేపడుతామని చెబుతూ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ప్లాట్ ఫాంలల్లో ప్లకార్డులు, బ్యానర్లతో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ బాలికల్ని అక్రమ రవాణ చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. కంపెనీ లో పనిలో పెట్టేందుకు ఈ మధ్య పిల్లల్ని అక్రమ రవాణ చేస్తున్నారని బాలికల్ని లైంగిక వేధింపులకు పాల్పడితే రైల్వే యాక్టు ప్రకారం నేరమని సూచించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రమేష్‌తో పాటు రైల్వే చైల్డ్‌లైన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గురుగోవింద్‌సింగ్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు



కరపత్రం విడుదల చేస్తున్న ప్రభందక్ కమిటీ సభ్యులు

రెజిమెంటల్ బజార్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): సిక్కుల ఆరాధ్య గురువు గురుగోవింద్‌సింగ్ మహారాజ్ 357వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని సికింద్రాబాద్ గురుద్వార సాహెబ్ ప్రభందక్ కమిటీ అధ్యక్షులు బల్దేవ్‌సింగ్ బగ్గా, జనరల్ సెక్రటరీలు జగ్మోహన్‌సింగ్, హర్‌ప్రీత్ సింగ్ గులాటీ తెలిపారు. శుక్రవారం కరపత్రం విడుదల చేశారు. శనివారం(20 తేది) గురుద్వారా సాహెబ్ సికింద్రాబాద్‌లో కీర్తన దర్బార్, ఆదివారం(21వ తేది) క్లాసిక్ గార్డెన్ బాలంరాయ్‌లో విశాల్‌దివాన్ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.

రోడ్లపైనే పనులతో పరేషాన్

● పట్టించుకోని అధికారులు



డిస్టిలరీ రోడ్డులో రోడ్డుపైనే ఐరన్ షీట్లు

రాంగోపాల్‌పేట్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : రాణిగంజ్ డిస్టిలరీ రోడ్డు, బాంబే హోటల్ పక్క రోడ్డులో నుంచి వెళ్లాలంటే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్లలో కొందరు స్టీలు షాపుల నిర్వాహకులు షాపుల ముందు ఉన్న రోడ్డు స్థలాన్ని కొంత భాగం ఆక్రమించుకొని తమ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. స్టీలు మెటీరియల్‌ను తమ షాపుల ముందు వేయడంతో పాటు రోడ్లపైనే వెల్డింగ్, కట్టింగ్ పనులను చేస్తుండడంతో ఇనుప ముక్కలు, నిప్పు రవ్వలు రోడ్లపై వెళ్లే వారిపై పడుతున్నాయి. దీంతో వాహనాలకు పంక్చర్లు పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇనుప ముక్కలు పాదచారుల పాదాలకు గుచ్చుకొని గాయాల పాలవుతున్నారు. దీంతో తరచూ వాహనదారులకు, పాదచారులకు ఆయా షాపుల నిర్వాహకులతో వివాదాలు తలెత్తుతున్నాయి. ఈ రోడ్ల గుండా హైదర్‌బస్తీ నుండి జనరల్ బజార్ వైపు రాకపోకలకు ఇదే దగ్గరి దారి. రోడ్లను ఆక్రమించి ఇలాంటి వ్యాపారాలు చేస్తున్నా అధికారులు మాత్రం కళ్లకు గంతలు కట్టుకొని ఉన్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలంటున్నారు.

టైర్లు పంక్చర్ అవుతున్నాయి..



బాంబే హోటల్ పక్క రోడ్డులో నుంచి హైదర్ బస్తీ వైపు రావాలన్నా, విక్టోరియా గంజ్ చౌరస్తా నుంచి డిస్టిలరీ రోడ్డు వైపు వెళ్లాలన్నా రోడ్డుపై స్టీలు మెటీరియల్‌ను డంప్ చేయడమే కాక అక్కడే వాటిని కట్‌చేయడంతో రోడ్లపై ఇనుప ముక్కలు పడుతున్నాయి. తరచూ ద్విచక్ర వాహనాలకు, సైకిళ్లకు పంచర్లు పడుతున్నాయి.

- సుధాకర్, వాహనదారుడు

అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా ఫలితం లేదు..



ప్రతి రోజు డిస్టిలరీ రోడ్డు గుండా ప్రయాణం చేస్తుంటాం. ఎప్పుడు వాహనానికి పంక్చర్ పడుతుందోనని భయంతో వెళ్లి రావాల్సి వస్తుంది. రోడ్లపై స్టీల్ వ్యాపారులు స్టీల్‌ను డంప్ చేయడంతో పాటు రోడ్డు పైనే కట్టింగ్, వెల్డింగ్ చేస్తుండడంతో రోడ్లపై ఇనుప ముక్కలు పడి పంక్చర్లు అవుతున్నాయి. ఈ సమస్యను గతంలో పలు మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యం.

- బొల్లు శ్రీనివాస్(వాసు), పాన్ బజార్ నివాసి

ఎన్నికల హామీలు అమలు చేస్తాం : తలసాని



మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

సనత్‌నగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తామని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం సనత్‌నగర్‌లోని మోడల్ కాలనీలో గల పూజిత అపార్ట్మెంట్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అపార్ట్‌మెంట్ ముందు ఉన్న స్థలంలో పార్కును అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని, ఫుట్‌పాత్‌ను అభివృద్ధి చేయించాలని తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన అపార్ట్‌మెంట్ వాసులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తన దృష్టికి పలు సమస్యలను తీసుకురావడం జరిగిందని, వాటిని పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తూ వస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలను లక్ష్మి బాల్‌రెడ్డి, పూజిత అపార్ట్‌మెంట్ అధ్యక్షులు వీరారెడ్డి, శశిధర్‌రెడ్డి, ఏఈ జగన్, ఈఈ ఇందిర, సాయి, బుచ్చిబాబు, మోహన్, వాటర్ వర్క్స్ ఏఈ హరిశంకర్, హార్టికల్చర్ ఈఈ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్ అబ్దుల్ ఫహీం, శానిటేషన్ అధికారి రవి, వెటర్నరీ అధికారి ప్రతాప్, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, నాయకులు శేఖర్, సరాఫ్ సంతోష్, సురేష్‌గౌడ్, పుష్పలత, జమీర్, సమి ఉల్లా, టీశ్రీహరి ఆకుల హరికృష్ణ, కిషోర్, ఆరీఫ్ ఉన్నారు.

రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి



సమావేశంలో మర్రి రాఘవయ్య, ఆదం సంతోష్ తదితరులు

చిలకలగూడ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రైల్వే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ వర్కింగ్ ప్రెసిడెంట్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఆదం సంతోష్ తెలిపారు. సికింద్రాబాద్, న్యూబోయిగూడ, రైల్ కళారంగ్‌లో సంఘ్ 32వ ద్వైవార్షిక సర్వసభ్య మండలి సమావేశాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నారు. గురువారం సమావేశంలో ఆదం సంతోష్ మాట్లాడుతూ రైల్వే ఉద్యోగుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని, సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో రైల్వే కార్యాలయాలు విస్తృతంగా విస్తరించి ఉన్నాయని వాటిని పరిరక్షించుకోవాలసిన అవసరముందని, పలు కారణాల వల్ల రోడ్లు మూసివేత వల్ల సమస్యలు వస్తున్నాయని రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చించి సామరస్యంగా పరిరక్షించుకోవలసిన అవసరముందని తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ రైల్వేమన్, ద.మ.రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ ప్రధాన కార్యదర్శి మర్రి రాఘవయ్య, ఏజీఎస్‌లు భరణీ భానుప్రసాద్, రుద్రారెడ్డి, షేక్ రవూఫ్‌తో పాటు ఐదు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు 900మంది పాల్గొన్నారు.

ఓయూలో ముగిసిన జాతీయ సదస్సు

తార్నాక, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): డిజిటల్ ఎడ్యుకేషన్ మాసివ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్ మూక్స్ అనే అంశంపై సీఈసీ, ఈఎమ్మార్సీ ఆధ్వర్యంలో ఓయూలోని డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజు ల జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఆధునిక సాంకేతికతను వినియోగించి డిజిటల్ పాఠాల తయారీ, ఓపెన్ ఆన్‌లైన్ కోర్సులపై రెండు రోజుల పాటు అత్యున్నత విద్యా సంస్థల నుంచి వచ్చిన అధ్యాపకులకు శిక్షణను ఇచ్చారు. ఈ ముగింపు కార్యక్రమానికి ఓయూ యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ. జి. మల్లేషం ముఖ్య అతిథిగా హాజరై అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. డిజిటల్ ఎడ్యుకేషన్ ప్రతి అధ్యాపకుడికి తప్పనిసరిగా మారిందని, అధ్యాపకులు ఎప్పటికప్పుడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్యార్థులకు డిజిటల్ ఆన్‌లైన్ పాఠాలు బోధించాలని సూచించారు. అనంతరం ఈఎమ్మార్సీ డైరెక్టర్ పి. రఘుపతి మాట్లాడుతూ భవిష్యత్‌లో డిజిటల్ అవసరాలను తీర్చేందుకు అధ్యాపకులు, విద్యార్థులకు ఈఎమ్మార్సీ వారధిగా ఉంటుందన్నారు. మ్యాసివ్ ఆన్‌లైన్ కోర్సుల రూపకల్పన కోసం అధ్యాపకులు కంటెంట్ అందిస్తే ఈఎమ్మార్సీ డిజిటల్ పాఠాలు అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో ప్రొ. వి. జగదీశ్వర్ రావు, ప్రొ. నర్సింహులు, ప్రొ. మృణాళిని, సీఈసీ డైరెక్టర్ ప్రొ. జగత్ భూషణ్ నడ్డా పాల్గొన్నారు.

నేడు, రేపు రాష్ట్ర వ్యాప్తంగా టైపు రైటింగ్ పరీక్షలు

తార్నాక, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాంకేతిక విద్యాశాఖ, ఎస్.బి.టెట్ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21న రాష్ట్ర వ్యాప్తంగా టైపు రైటింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర టైపు రైటింగ్, షార్ట్ హ్యాండ్ కంప్యూటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాలిగ తెలిపారు. శుక్రవారం తార్నాకలోని టైపు రైటింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 పరీక్షా కేంద్రాల్లో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ భాషల్లో జూనియర్ గ్రేడ్, లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్, హై స్పీడ్ విభాగాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, షార్ట్‌హ్యాండ్ పరీక్షలు ఈ నెల 28న ఇంగ్లీష్, తెలుగు భాషల్లో నిర్వహిస్తామని తెలిపారు. టైపు రైటింగ్, షార్ట్‌హ్యాండ్‌లో శిక్షణ పూర్తి చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే సర్టిఫికెట్లు పొందే వారికి కేంద్ర, రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు, హైకోర్టు, కిందిస్థాయి కోర్టుల్లో, ప్రైవేట్ ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని, ఆసక్తి గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు వెంకటేశం, ఫణికుమార్, రాజేశ్వర్, బాలరాజు, రామేశ్వరా చారి, ఓం ప్రకాష్, నాగశ్రీ, పద్మ, చంద్రయ్య, రామారావు, శివ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

22న ఇంటింటా దీపావళి జరుపుకోవాలి

బోయినపల్లి, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అయోధ్య రామాలయంలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ ముహూర్తం దగ్గర పడుతున్నది. ఈ నేపథ్యంలో బోయినపల్లిలోని కంసారిబజార్‌లోని ప్రసిద్ధి చెందిన పురాతన రామ మందిరంలో నిత్యం హనుమాన్‌చాలీసా ప్రతాన్ని ఆచరిస్తూ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలకు కంటోన్మెంట్ బో ర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ ముఖ్యఅతిథిగా పాల్గొని సీతారామచంద్రులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జంపన్న ప్రతాప్‌కు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం ఈనెల 22న అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవంతో పాటు బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరుగనున్నది. ఈ నేపథ్యంలో ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ దేవాలయం అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈనెల 22న అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవంతో పాటు బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ వేడుకలు ప్రజలు ప్రత్యక్షంగా తిలకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఊరేగింపు కార్యక్రమాలు చేయడానికి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. 22న అయోధ్యలో రామాలయ ప్రారంభోత్సవంతో పాటు బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ఠ రోజు ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో దీపాలు వెలిగించి మరో దీపావళి పండుగ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎర్రబాబు, ఆలయ ప్రెసిడెంట్ రాముగౌడ్, చైర్మన్ శ్రీనివాస్, సెక్రటరీ నాగరాజు, ఆలయ సభ్యులు బలరాం, మధు, సంతోష్, శర్మ పాల్గొన్నారు.



ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో సమావేశంలో ఆలయ కమిటీ ప్రతినిధులు

సీతారాముల కల్యాణోత్సవం

బౌద్ధనగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అయోధ్యలో శ్రీరామమందిరంలో ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకుని సీతాఫల్‌మండి డివిజన్ శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఈనెల 22వ తేదీన సోమవారం ఉదయం 9:30నిమిషాలకు సీతారాముల కల్యాణోత్సవం, 12:30నిమిషాలకు తీర్థప్రసాద వినియోగం, అన్నప్రసాద వితరణ, సాయంత్రం 6:30నిమిషాలకు సీతారామస్వాముల పట్టాభిషేకం, 7గంటలకు ఆలయ ప్రాంగణంలో దీపోత్సవం తదితర ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాలు ఇక్కడి నుంచి వీక్షించేందుకు భారీ స్క్రీన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రాజేష్‌కుమార్, ఆలయ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వేణుగోపాలరావు, కమిటీ ప్రతినిధులు బాలభాస్కర్, ఆత్మారామసూర్యసుబ్రహ్మణ్యం, నారాయణన్, శివశంకరన్, సుజయ్‌ప్రకాశ్, రామచందర్, రాధాకృష్ణశర్మ పాల్గొన్నారు.



కంసారిబజార్‌లోని రామాలయంలో పూజలు చేస్తున్న జంపన్న ప్రతాప్

21 నుంచి కోటి ప్రత్యాంగిర మహాయాగం



ఎన్‌టీఆర్ స్టేడియంలో యాగం ఏర్పాట్లను పరిశీలిస్తున్న నిర్వాహకులు శశిభూషణ్, వల్లూరి శివకోటేశ్వర రాజు, శ్రీనివాస్, తదితరులు

కవాడిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): జగద్గురు సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి 88వ అవతరణోత్సవం సందర్భంగా శ్రీ సిద్దేశ్వర పీఠం కుర్తాళం ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ స్టేడియంలో ఈనెల 21 నుంచి 28 వరకు దేశంలోనే తొలిసారిగా 108 హోమకుండాలతో 25వేల కిలోల ఎండు మిరపకాయలతో కోటి ప్రత్యాంగిర మహాయాగాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు, పీఠం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మోచెర్ల శశిభూషణ్, ధర్మాధికారి వల్లూరు శివకోటేశ్వర రాజు, కో ఆర్డినేటర్ మునిపల్లె శ్రీనివాస్, పీఠం పురోహితులు మాచవోలు రమేష్‌శర్మ తెలిపారు. శుక్రవారం యాగం ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడుతూ, ప్రతి రోజూ ఉదయం 10నుంచి సాయంత్రం ఆరున్నర గంటల వరకు యాగం, సాయంత్రం 6.30 గంటలకు భక్తి సంగీతం, శ్రీ లలిత, శ్రీవిష్ణు, సౌందర్య లహరి, శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం ఉంటాయని తెలిపారు. రాత్రి 7.30 గంటలకు వివిధ దేవతామూర్తుల కల్యాణ మహోత్సవం, శ్రీ సిద్దేశ్వరానంద భారతి అనుగ్రహ భాషణం ఉంటుందన్నారు. కార్యక్రమాలకు హాజరైన మొదటి పది వేల మంది భక్తులకు వివిధ దేవతల రూపు కాసు, రుద్రాక్షలను ప్రసాదంగా అందజేస్తామని వారు వెల్లడించారు. కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులను ఆహ్వానిస్తామని వారు తెలిపారు. కోటి ప్రత్యాంగిర మహాయాగంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

తరచూ తల్లిదండ్రుల గొడవ.. మనస్తాపంతో కుమారుడి ఆత్మహత్య

అడ్డగుట్ట, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో తరచూ తల్లిదండ్రులు పడుతున్న గొడవతో విసిగివేసారిన పదిహేనేళ్ల కుమారుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్ ఎంసిహెచ్ క్వార్టర్ ప్రాంతానికి చెందిన మురళి, లీలావతి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు రాహుల్ ఓ హైస్కూలులో చదువుతున్నాడు. మురళి తాగుడికి బానిస కాగా, లీలావతి కుట్టుమిషిన్‌తో వచ్చిన సంపాదనంతో కుటుంబాన్ని పోషిస్తోంది. వీరిద్దరూ తరచుగా గొడవ పడేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం స్కూలుకు వెళ్లిన రాహుల్ తలనొప్పి వస్తోందని మధ్యాహ్నమే ఇంటికి వచ్చాడు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేదు. పనినిమిత్తం బయటికి వెళ్లిన తల్లి ఇంటికి వచ్చి తలుపు తట్టగా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో గట్టిగా తోసి తలుపులు తెరవగా రాహుల్ ఉరేసుకుని కనిపించాడు. స్థానికుల సహాయంతో వెంటనే అతన్ని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రెండు సంస్థలతో వ్యవసాయ వర్సిటీ ఒప్పందం

రాజేంద్రనగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శుక్రవారం కోనేరు లక్ష్మయ్య డీమ్డ్ యూనివర్శిటీ, గుజరాత్‌కు చెందిన జేఆర్ఎం ఎక్స్‌పోర్ట్స్‌తో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంది. వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వెంకటరమణ, కేఎల్‌యూ డీమ్డ్ యూనివర్శిటీ డాక్టర్ రామకృష్ణ ఒప్పంద పత్రాలు మార్చుకున్నారు. పీజీ, పీహెచ్‌డీ కోర్సుల బోధన, పరిశోధన కోసం కలిసి పనిచేయనున్నాయి. విద్యార్థులు, ఫ్యాకల్టీ పరస్పర మార్పిడికి ఒప్పందం వీలు కల్పిస్తుంది. రెండు విశ్వవిద్యాలయాలు ఆరు అంశాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నాయి. గుజరాత్‌కు చెందిన జేఆర్ఎం ఎక్స్‌పోర్ట్స్‌తో కుదుర్చుకున్న ఒప్పందం తెలంగాణ సోనా వరి అమ్మకానికి వీలు కల్పిస్తుంది. అవగాహన ఒప్పంద కార్యక్రమా ల్లో విశ్వవిద్యాలయం అధికారులు డాక్టర్ పి.రఘురామిరెడ్డి, డాక్టర్ సీమ, డాక్టర్ సుధారాణి, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ అనిత, డాక్టర్ జమునారాణి, గ్రంథ పాలకులు డాక్టర్ ఎన్‌పీ.రవికుమార్, ప్రజా సంబంధాల అధికారులు డాక్టర్ వన్నోజ్ సుధాకర్, మార్క్స్ బాబు, కేఎల్‌యూ ప్రతినిధులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ మధుకర్, జేఆర్ఎం ఎక్స్‌పోర్ట్స్ ప్రతినిధి దీపక్ హిలాని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ తెలిపారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అనీమియా ముక్త్ భారత్ కార్యాచరణపై సంక్షేమ, విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పరీక్షల అనంతరం హిమోగ్లోబిన్ శాతం తక్కువ ఉన్న పిల్లలను గుర్తించి చికిత్స అందించాలన్నారు. ఎనీమియా ముక్త్ భారత్ మంచి కార్యక్రమమని, దీనిని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. అధికారులు బృందాలుగా ఏర్పడి విద్యార్థులకు రక్తహీనత పరీక్షలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి వెంకటి, డీఐఓ శ్రీకళ, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఆశన్న, ఇంటర్మీడియట్ విద్యాధికారి ఒడ్డెన్న, ఎస్పీహెచ్‌వో, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

వేతన సవరణ బకాయిలు విడుదల చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న టీజీసీటీఏ సభ్యులు

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : అధ్యాపకులకు రావాల్సిన ఏడో వేతన సవరణ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర అధ్యాపకుల సంఘం (టీజీసీటీఏ) ఆధ్వర్యంలో పలువురు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌కు విచ్చేసిన కేంద్ర విద్యాశాఖ మంత్రిని శుక్రవారం టీజీసీటీఏ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈ.బ్రిజేష్‌తో పాటు అధ్యాపకులు అమరేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, రుసా ప్రాజెక్ట్ డైరెక్టర్ డా. సౌందర్య జోసెఫ్ కలిశారు. ఏడో వేతన సవరణ బకాయిల కోసం అధ్యాపకులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్నారని, గతంలో రెం డుసార్లు యూజీసీకి కూడా విన్నవించినట్లు పేర్కొన్నారు. 2016 నుంచి 2019 వరకు బకాయిల్లో కేంద్ర ప్రభుత్వం వాటాను సత్వరమే విడుదల చేయాలని కోరారు.

తల్లితండ్రులకు తెలియకుండా సిటీకి వచ్చిన బాలుడు

● సమాచారం ఇచ్చిన జీఆర్‌పీ పోలీసులు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా నారాయణరావు పేట, యనమలవారి వీధికి ప్రాంతానికి చెందిన 13ఏళ్ల బాలుడు షేక్ మహ్మద్ రసూల్ హైదరాబాద్‌లో అన్నను చూద్దామని తల్లితండ్రులకు తెలియకుండా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడు. ఆ సమయంలో బాలరాజు అనే ప్రయాణికుడు బాలుడి నుంచి వివరాలు సేకరించడంతో తల్లిదండ్రుల నుంచి పారిపోయి సికింద్రాబాద్‌కు వచ్చానని చెప్పడంతో అతను సికింద్రాబాద్ రైల్వే ఎస్ఐ మాజీద్‌కు అప్పగించారు. అనంతరం తల్లితండ్రులకు సమాచారం ఇచ్చారు. పిల్లల ప్రవర్తనను గమనించాల్సిన బాధ్యత తల్లితండ్రులకు ఉందని చెప్పారు.